# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 449 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.27.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి








## తెలంగాణలో ఓటర్ల జాబితా విడుదలకు ఈసీ నోటిఫికేషన్ ఓటర్ జాబితాసవరణ షెడ్యూల్ ప్రకటించిన ఎలక్షన్ కమిషన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

28లోపు గ్రామపంచాయతీల్లో డ్రాఫ్ట్ఓటర్ జాబితా ప్రకటన ఈనెల 29న జిల్లా స్థాయి రాజకీయ పార్టీ నేతలతో భేటీ 30న మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో ఎంపీడీఓ ల భేటీ ఈనెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాల స్వీకరణ సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్న ఈసీ

## ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్య మంత్రి మంత్రులు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

బీహార్ లో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర లో ఏఐసీసీ అగ్రనాయకులు ప్రియాంక గాంధీ ని మర్యాద పూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పంచాయితీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మరియు మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఇతర ముఖ్య నేతలు..

## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 30వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు డెసిషన్ తీసుకుంది. మొత్తం 5 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. జస్టిస్ చంద్రఘోష్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అందిన కాళేశ్వరం కమిషన్ నివేదికను సభలో ప్రవేశపెట్టనున్నారు. మరో వైపు బీసీ రిజర్వేషన్లపై కూడా అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం చర్చ జరపనుంది. ఈ క్రమంలో సభ్యుల సమావేశాల అనంతరం కాళేశ్వరంపై తదుపరి చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల ప్రారంభానికి ముందు ఈ నెల 29న రాష్ట్ర మంత్రి వర్గం సమావేశం కానుంది.

## సాదాబైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

హైదరాబాద్: తెలంగాణలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అడ్డంకి తొలగింది. 2020 అక్టోబరు 12 నుంచి నవంబరు 10 వరకు స్వీకరించిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. సాదాబైనామాల క్రమబద్ధీకరణకు 2020 అక్టోబరు 10న రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోపై 2020 నవంబరులో ఉన్నత న్యాయస్థానం స్టే ఇచ్చింది. చట్టంలో అవకాశం లేకుండా ఎలా క్రమబద్ధీకరిస్తారని ప్రశ్నించింది. కొత్తగా తెచ్చిన భూభారతి చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణ అంశం పొందుపరిచినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ వివరణతో సంతృప్తి చెందిన ధర్మాసనం సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అంగీకరిస్తూ కేసు విచారణను ముగించింది.

## బలమైన శక్తిగా నావికాదళం

ంవిపి.కాలనీ (విశాఖపట్నం):నివాస్ న్యూస్ ప్రతినిధి బలమైన శక్తిగా నావికాదళం రూపుదిద్దుకుందని, అరేబియా సముద్రం నుంచి మధ్యప్రాచ్యం, తూర్పు ఆఫ్రికా సముద్ర తీరం వరకూ నావికాదళ కార్యకలాపాలు జరుగుతున్నాయని దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. దేశ ప్రయోజనాలను కాపాడుతూ నావికాదళం ముందుకెళ్తోందన్నారు. మన ఆర్థిక అభివృద్ధిని సైతం ప్రత్యక్షంగా ప్రభావితం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇంధన అవసరాలు, చమురు, సహజ వాయువు భద్రతను నిత్యం పర్యవేక్షిస్తుందని వివరించారు. బహుళ ప్రయోజనాలతో కూడిన స్టెల్త్ ఫ్రిగేట్లు ఐఎన్ఎస్ ఉదయగిరి, హిమగిరి నౌకలను విశాఖ తూర్పు నావికాదళం వేదికగా మంగళవారం ఆయన జాతికి అంకితం చేశారు.

## రాజంపేట నియోజకవర్గం ప్రజలకి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన పసుపులేటి పవన్ కుమార్

**అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్**



హిందువులు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా లేదా పూజలు, నోములు, వ్రతాలు చేసినా ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా కొనసాగాలని తొలి పూజను గణనాధునికే చేస్తారు. పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు జయమవుతాయని ప్రగాఢ నమ్మకం. భాద్రపద శుక్లపక్ష చవితి రోజునే వినాయకుడి జననం జరిగిందని గణాధిపత్యం వచ్చిందనే పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. అయితే విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు. ఈ విన్నాయక చవితి పండుగను కుల మతా,జాతలకు అతీతంగానూ జరుపుకోవడం మరో విశేషంఆసనంపై వినాయక ప్రతిమను ఉంచి, పాలవెల్లికి పసుపు రాసి, కుంకుమతో బొట్టు పెట్టి విగ్రహం తలపైకి వచ్చేలా దాన్ని వేలాడదీయాలి. దీనిపై పత్రి వేసి నలువైపులా మొక్కజొన్న పొత్తులు, పళ్లతో అలంకరించాలి. ఉండ్రాళ్లు, కుడుములు, పాయసం, గారెలు, పులిహోర, మోదకులు, జిల్లెడుకాయలు మొదలైన పిండివంటలు సిద్ధం చేసుకోవాలి. రాగి లేదా ఇత్తడి పాత్రను తీసుకుని పసుపు రాసి, అందులో నీళ్లువేసి, పైన టెంకాయ, జాకెట్టు ఉంచి కలశం ఏర్పాటు చేయాలి.

పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, కర్పూరం, తమలపాకులు, పూలు, అరటిపండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, తోరం, కుందులు, నెయ్యి, నూనె, వత్తులు, 21 రకాల పత్రి, ఉద్దరిణ,గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః, శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః


ఓం శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః, ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః, ఓం వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః, ఓం శచీపురందరాభ్యాం నమః, ఓం అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః, ఓం శ్రీ సితారామాభ్యాం నమః, నమస్సర్వేభ్యోం మహాజనేభ్యః అయం ముహూర్త స్సుముహూర్తోస్తు

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమి భారకాః ఏతాషామవిరోధేనబ్రహ్మకర్మ సమారభే మంత్రాన్ని చదువుతూ అక్షతలు తలపై నుంచి వెనుక వేసుకొవాలి.

ప్రాణాయామం: ఓం భూః, ఓం భువః, ఓగ్ సువః, ఓం మహాః, ఓం జనః, ఓం తపః, ఓగ్ సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ఓమా పోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్‌అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా యః స్మరేద్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః అని నాలుగు దిక్కులా ఉద్ధరనితో నీళ్లు చల్లి శుద్ధిచేయాలి.మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభేశోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞాయా ప్రవర్తమానస్య అద్య బ్రాహ్మణః ద్వితీయపరార్థే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూ భరతవర్షే, భరతఖండే

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై బిగ్ అప్‌డేట్ సెప్టెంబర్ 2వ తేదీన

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**




తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీలోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని.. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల సంఘం.. ఎన్నికల నిర్వహణ ప్రక్రియను ముమ్మరం చేసింది. వీలైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్న ఎన్నికల సంఘం.. దానికి సంబంధించిన చర్యలను చేపడుతోంది. ఇందులో భాగంగానే ఓటర్ జాబితా సవరణకు సంబంధించిన షెడ్యూల్ రిలీజ్ చేసింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసింది. జిల్లా పంచాయతీ అధికారులు.. వచ్చే నెల (సెప్టెంబర్) 2వ తేదీ నాటికి అన్ని గ్రామ పంచాయతీల్లో ఫొటో ఓటర్ల తుది జాబితాను సిద్ధం చేయనున్నట్లు తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. ఈనెల 28వ తేదీన వార్డులు, పంచాయతీల వారీగా ఓటర్ లిస్ట్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ఆ తర్వాత ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయిలో.. 30వ తేదీన మండల స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఇక ఓటర్ జాబితాకు సంబంధించి.. ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత చివరగా.. సెప్టెంబర్ 2వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం తాజాగా స్పష్టం చేసింది. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31వ తేదీనే ముగిసింది. దీంతో గ్రామాల్లో సర్పంచ్‌ల చెక్ పవర్ పోయి.. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పాలన సాగుతోంది. అయితే గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ఒకటిన్నరేళ్లు పూర్తి అయినా పలు కారణాలతో ఎన్నికల నిర్వహణ ముందుకు సాగలేదు. ఈ క్రమంలోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టులో దాఖలైన పిటిషన్లను విచారించిన ధర్మాసనం.. జూన్ 25వ తేదీన తుది తీర్పును వెలువరించింది. 3 నెలల్లోగా గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని కీలక తీర్పును ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజనను పూర్తి చేసి.. ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచించిం



# గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ చేసిన రమేష్ రాథోడ్..

**ప్రకృతి ప్రేమికులకు సన్మానం**
**అతిథులుగా హాజరైన ములకలపల్లి తాసిల్దార్ భూక్యా గన్యా నాయక్. శ్రీ లక్ష్మి గోల్డ్ షాప్ యజమాని పసుమర్తి రాము**





పాల్వంచ పట్టణ పరిధిలో అక్షయ మోటార్స్ ఎలక్ట్రికల్ బైక్ షో రూమ్ ముందు మంగళవారం రోజు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ములకలపల్లి తహసీల్దార్ భూక్య గన్యా నాయక్, రమేష్ రాథోడ్ లచే మొక్కలను ప్రేమించి,విరివిగా నాటే మొక్కల ప్రేమికులు అయినా.......గ్రీన్ ఎర్త్ సొసైటీ అధ్యక్షుడు బాలినేని సత్యనారాయణ,ప్రకృతి ప్రేమికుడు మాలోత్ బాలు, సీడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా హనుమంతు హరినాథ్, వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ మొక్కలు నాటుతున్న ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ లకు ఘనంగా సత్కరించారు. 2010 నుండి మొక్కలు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నా గ్రీన్ ఎర్త్ సొసైటీ. అలాగే సంస్థ సామాజిక భాధ్యతగా విపరీతంగా సౌండ్ వచ్చే డిజే వాడవద్దు అనీ,శాస్త్రం ఏమి చెప్పిందో దాని ప్రకారం పర్యావరణహిత విగ్రహాలు పెట్టాలని, జీవ వైవిధ్యం కాపాడాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు,,.. ఈ క్రింద విధంగా 2010నుండీ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు, 2012లో 500 మొక్కలు, 2013లో 500 మొక్కలు 5000 ప్రతిమలు మరియు పదివేల కరపత్రాలు, 2017లో 1000 ప్రతిమలు మరియు 1000 మొక్కలు. 2016లో 1000 ప్రతిమలు మరియు 1000 మొక్కలు, 2017లో 1000 ప్రతిమలు మరియు 1000మొక్కలు, 2018లో 1500 ప్రతిమలు మరియు 15 మొక్కలు, 2019లో 1500 ప్రతిమలు మరియు 1500 మొక్కలు..2020లో వెయ్యి ప్రతిమలు మరియు 1000 మొక్కలు, 2021లో 500 ప్రతిమలు 500 మొక్కలు, 2022లో 1000 ప్రతిమలు మరియు 1000 మొక్కలు, 2023లో 1000 ప్రతిమలు మరియు 1000 మొక్కలు, 2024లో 1000 ప్రతిమలు పూలు మరియు పండ్ల మొక్కల పంపిణీ స్వచ్ఛందంగా చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. అవగాహనా ఉన్నా ఆచరణలో ముందుకు రావట్లేదు అనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి టి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహాన్,శంకర్, గుగులోత్ భద్రు సేవాలాల్ సేన,శంకర్ రాథోడ్ మూడ్ చీర%శీ%జీవి, జయరాం తదితరులు పాల్గోన్నారు

# మక్తల్.మండలంలో.రోజురోజుకు దూసుకుపోతున్న జనసేన పార్టీ.

**జనసేన పార్టీ. డాక్టర్ మణికంఠ గౌడ్..**



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఖానాపూర్ గ్రామం భవన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రి సంఘం. యువకులు తెలంగాణ పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అద్వర్యంలో పవన్ కళ్యాణ్ అశయాలు ఆలోచనలకు ఆకర్షితులు అయి భవన నిర్మాణం లో నే కాదు తెలంగాణ జనసేన పార్టీ నిర్మాణం లో కూడా మా వంతు గా క్రియాశీలకంగా పని చేస్తాం అని స్వచందంగా పార్టీ లో చేరడం జరిగింది చేరిన వారిలో ఈడిగి రమేష్ గౌడ్ ఈడిగి ఆనంద్ గౌడ్ రుద్ర సముద్రం రాములు చాకలి బాలకృష్ణ దేశం సంతోష్ ఉజెల్లి అశోక్ కుమార్ ఈడిగి యోగి నాథ్ గౌడ్ ఈడిగి రాధా కృష్ణ గౌడ్ పాకిరన్న రవికుమార్ పాకిరన్న పెద్ద రవి కుమార్ పాకిరన్న నరేష్ కుమార్ పవన్ కళ్యాణ్ కొనసాగిస్తామని చెప్పి ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మణికంఠ గౌడ్ సార్ గారు పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో రామన్ గౌడ్ గౌడి బాల్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణాన్ని కాపాడదాం

**ప్రకృతిని నాశనం చేస్తున్న ప్లాస్టిక్ పెన్నులకు చెక్ పెడదాం.**




నివాస్ న్యూస్ ప్రతినిధి. నర్వ మండలంలో మొట్టమొదటిసారిగా ప్లాస్టిక్ పెన్నులకు బదులుగా పర్యావరణాన్ని కాపాడే పేపర్ పెన్నులను అన్ని ప్రభుత్వ ప్రైవేటు స్కూళ్లలో జిహెచ్ఎం హెచ్ఎంలు ప్రిన్సిపల్స్ విద్యార్థులు ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడే రక్షకులుగా పర్యావరణ ప్రేమికులుగా ముందుకు రావాలని నర్వ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్ఐ రమేష్ సార్ మరియు జన విజ్ఞాన వేదిక విజ్ఞాన దర్శిని తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మహేందర్ జిల్లా కమిటీ సభ్యుడు రామకృష్ణ నర్వ మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ అధ్వర్యంలో ఓపెన్ చేసి అన్ని విద్యాసంస్థలు పర్యావరణం కాపాడడంలో భాగస్వామ్యం కావాలని చెప్పేసి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు కూడా పర్యావరణం కాపాడడంలో ముందుకు వచ్చి కృషి చేస్తామని చెప్పడం జరిగింది..

# ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నివాస్ లక్ష్మీ దేవి పల్లి ఆదివాసి మైనర్ యువతిపై అత్యాచార ఘటనకు సంబంధించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆధార్ సొసైటీ,ఆదివాసీ ఉద్యోగ సంఘం(ఎఇ డబ్ల్యూ సి ఎ)నాయకులు ఎఇడబ్ల్యూ సిఎ భద్రాద్రి జిల్లా కో-ఆర్డినేటర్ వర్స లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చర్ల నుంచి గొల్లగూడెం గ్రామం వెల్లుటకు మెజిక్ ఆటో ఎక్కిన ఆదివాసి (గుత్తి కోయ) యువతిని లోబర్చుకుని మత్తును ఇచ్చి,ఆమె స్పృహ కోల్పోయిన తరువాత అత్యాచారం చేసిన వార్త పత్రికలో వచ్చిన దానికి పోలీసుశాఖ వారు దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆధార్ సొసైటీ/ ఆదివాసీ ఉద్యోగ సంఘం(ఎ ఇ డబ్ల్యూ సి ఎ) భద్రాద్రి జిల్లా నాయకులు కోరుతున్నారు. సమాజంలో మహిళల పై రోజురోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఆటో డ్రైవర్ల సామూహిక అత్యాచారంకు గురైన ఆదివాసి గొత్తి కోయ యువతి సంరక్షణ బాధ్యత పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని,ఆమెను వారి కుటుంబ సభ్యులకు అప్పగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రకటనలో ఆధార్ సొసైటీ పెద్దలు కొర్స రాంబాబు,ఎ ఇ డబ్ల్యూ సి ఎ భద్రాద్రి జిల్లా బాధ్యులు పోలిబోయిన వెంకటేశ్వర్లు, వీసాల కృష్ణయ్య,పెండెకట్ల రామనాదం,మల్కమ్ స్వామీ,కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు తోలేం వెంకటేశ్వర్లు,పూనెం సమ్మయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో సత్తా చాటిన మాగనూర్ విద్యార్థులు



నివాస్ న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మాక్తల్ నియోజకవర్గం. ఈనెల 22వ తారీకు నారాయణపేటలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు కార్యదర్శి రమణ నిర్వహించడం జరిగింది . ఆ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాగనూరు విద్యార్థులు శాలిని ఎనిమిదవ తరగతి హైజంప్ లో జిల్లా మొదటి స్థానం నవ్య ఆరవ తరగతి లాంగ్ జంప్ రెండవ స్థానం చరణ్ 9 వ తరగతి జావెలీన్ త్రో లో జిల్లా రెండవ స్థానంలో శివకుమార్ పదవ తరగతి మూడో స్థానంలో గెలుపొందడం జరిగింది పిడి రాకేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు గెలుపొందిన విద్యార్థులను ఎంఈఓ మురళీధర్ రెడ్డి బాబు రెడ్డి నరసింహారెడ్డి రమేష్ గౌడ్ గ్రామ పెద్దలు అభినందించడం జరిగింది

# అమరావతిలో నేచురోపతి వర్సిటీ - త్వరలో యోగా ప్రచార పరిషత్: సీఎం



అమరావతి, ఆంధ్రప్రదేశ్లో వైద్య సదుపాయాలు మెరుగుపరచడం, ఆరోగ్య బీమాలో మార్పులు, కొత్త మెడికల్ కాలేజీలు ఉచితంగా వైద్య పరీక్షలు, యోగా - నేచురోపతి అభివృద్ధి వంటి అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. పేదలపై వైద్య ఖర్చుల భారం తగ్గేలా ప్రతీ మండలంలో జనరిక్ మందులు లభించేలా చూడాలని స్పష్టం చేశారు. జనఔషధి స్టోర్లు పెట్టేందుకు బీసీ కార్పొరేషన్ నుంచి పెద్దఎత్తున వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే వాటికి అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో పేదలకు తక్కువ ధరకే మందులు లభించడం తో పాటు, యువతకు విస్తృతంగా ఉపాధి లభిస్తుంది. వైద్యారోగ్యశాఖ మంత్రి, ఉన్నతాధి, కారులతో సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద రూ. 25 లక్షల వరకు వైద్య బీమా అందించే అంశంపై సమీక్షలో చర్చించారు. ప్రస్తుతం ఉన్న విధానం ద్వారా లబ్ది పొందుతున్న 1.43 కోట్ల కుటుంబాల సంఖ్యను 1.63 కోట్లకు పెంచేలా మార్పులు చేయాలని సీఎం సూచించారు. ఇది అమలైతే 5.02 కోట్ల మందికి ప్రయోజనం కలుగుతుందని అధికారులు తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మించేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని అధికారులకు సీఎం సూచించారు. మార్కాపురం, మదనపల్లి, పులివెందుల, ఆదోనిలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల పురోగతిపైనా చర్చించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి వెయ్యి మంది జనాభాకు 2.24 బెడ్స్ ఉండగా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నిర్దేశకాల ప్రకారం 3 బెడ్లు ఉండాలని సూచించిందని అన్నారు. దీనిప్రకారం రాష్ట్రంలో మరో 12,756 పడకలు అందుబాటులోకి తేవాల్సి ఉందని, దీనిపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమరావతిలో నేచురోపతి యూనివర్సిటీ: వివిధ వ్యాధులతో చికిత్స పొందేందుకు హాస్పిటల్స్ రావడం కన్నా ప్రజలు అనారోగ్యం పాలవ్వకుండా ముందుగానే జాగ్రత్తపడేలా, ప్రజలంతా ఆరోగ్యంపట్ల శ్రద్ధ పెట్టేలా అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం యోగా, నేచురోపతిని ప్రమోట్ చేసేలా 'యోగా ప్రచార పరిషత్' ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 3 రీజనల్ స్టడీ సెంటర్లలో 64 మంది సభ్యులను నియమించేందుకు అనుమతించారు. అమరావతి పరిధిలో నేచురోపతి యూనివర్సిటీ ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించే క్రమంలో తలపెట్టిన ఉచిత వైద్య పరీక్షల పైలెట్ ప్రాజెక్టును కుప్పం నియోజకవర్గంలో 45 రోజుల్లోగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, రామకుప్పం, శాంతిపురంతో పాటు మరిన్ని టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడంతోపాటు శాంపిల్ కలెక్షన్ టీమ్‌లు కూడా పెంచాలన్నారు. 'ఆరోగ్యం రథం'తో ప్రతీ పల్లెలోనూ మొబైల్ వైద్యసేవలు అందించాలని సూచించారు. 108 వాహనాల సిబ్బందికి యూనిఫామ్ అమలు చేయాలని నిర్దేశించారు. మరోవైపు ఎన్టీఆర్ బేబీ కిట్స్ పథకాన్ని అమలు చేసేందుకు అధికారులు తీసుకొచ్చిన పలురకాల కిట్స్‌ను సీఎం పరిశీలించారు. బేబీ కిట్స్ పథకం త్వరలోనే అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెర్కిన్స్ ఇండియా ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో అమరావతిలో 'మోడల్ ఇన్‌క్లూజివ్ సిటీ' ఏర్పాటుకు ముందుకొచ్చాయి. దీనిపై ఆ సంస్థల ప్రతినిధులు సీఎంని కలిసి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్కు అనుగుణంగా సమగ్ర విద్య, సమాన హక్కులు, అందరికీ అందుబాటులో మౌలిక వసతులను సృష్టించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా రవాణా సౌకర్యాలు రూపకల్పన, డిజిటల్ స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, బారియర్ ఫ్రీ పబ్లిక్ ప్లేస్, ఇన్‌క్లూజివ్ రోడ్ డిజైన్, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ మోడల్ స్కూల్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రతి పిల్లవాడు తన సహచరులతో సమానంగా నేర్చుకునే వాతావరణం కల్పించడం రావాలని సీఎం సూచించారు.

# ప్రకృతి ప్రేమికులుకు గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**నివాస్ న్యూస్ భద్రాద్రి**









పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతు ప్రపంచంలోనే అతి చిన్న వయసులో మొక్కలు తున్న చిన్నారిగా ప్రపంచ రికార్డులో స్థానం సంపాదించుకున్న విశ్వామిత్ర చౌహాన్ ఈరోజు శ్రీ సమానత్వపు దినోత్సవం పురస్కరించుకొని ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఆవరణంలో ప్రకృతి ప్రేమికుడు బాలు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు అనంతరం గ్రీన్ ఎర్త్ సొసైటీ నిర్వాహకులు రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో పాల్వంచలో మట్టి గణపతి విగ్రహాలను సరఫరా చేశారు అట్టి కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికులు విశ్వామిత్ర చౌహాన్ మరియు బాలు సీడ్ మ్యాన్ ఆఫ్ ఇండియా హరినాథ్ ను నిర్వాహకులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ములకలపల్లి తాసిల్దార్ గనియా పర్యావరణం కోసం చేస్తున్న సేవలకు గాను అభినందించి శాలువతో ఘనంగా సత్కరించి గణపతి మట్టి విగ్రహాలను అందజేశారు. కార్యక్రమంలో టి జి టి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ, చిరంజీవి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# 9 ఏళ్ళు గా తీవ్ర అనారోగ్యంతో ఉన్న బాలికకు జగ్గారెడ్డి చేయూత..

## 3 లక్షల ఆర్థిక సహాయం చేసిన జగ్గారెడ్డి..



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26

హైదరాబాద్ లో కార్పోరేట్ ఆసుపత్రిలో బాలిక చికిత్స కు సహాయం చేస్తానని హామీ ఇచ్చిన జగ్గారెడ్డి.. తమ ధీన స్థితిని గాంధీ భవన్ మీడియా కు చెప్పడం తో విషయాన్ని జగ్గారెడ్డి కి చేరవేసిన గాంధీ భవన్ మీడియా.. మహబూబాబాద్ జిల్లా ,కేసముద్రం మండలం పెనుగొండ గ్రామానికి చెందిన సుష్మ 9 సంవత్సరాల వయస్సు లో అనారోగ్యానికి గురైంది.. దసరా పండగ సంధర్భంగా అమ్మమ్మ ఇంటికి వెల్లిన సుష్మ... అనుకోకుండా జరిగిన పొరపాటు తో చపాతీ పండి లో చీమల మందు కలిసిన చపాతీ తిని తీవ్ర అనారోగ్యం పాలైంది.. గత 9 సంవంత్సరాలు గా మంచానికే పరిమితమైంది సుష్మ.. ఆర్థిక స్థోమత లేకపోవడంతో తండి చెవుగాని మహేష్ ,కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స అందించలేకపోయారు.. విషయం తెలుసుకున్న జగ్గారెడ్డి... తండ్రి మహేష్ ను పిలిపించి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.. డాక్టర్ చంద్రశేఖర్ తో మాట్లాడి అన్ని రకాల వైద్య పరిక్షలు చేసి ...ఎలాంటి వైద్యం చేస్తే పాప మళ్ళీ లేచి నడవగలదో చెప్పాలని సూచించిన జగ్గారెడ్డి.. సర్జరీ లాంటి చికిత్స అవసరం అయితే తాను మరికొంత ఆర్థిక సహాయం చేయడమే కాకుండా సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి పూర్తి వైద్య ఖర్చు లు ప్రభుత్వం భరించేలా చూస్తానని హామీ ఇచ్చిన జగ్గారెడ్డి.. జగ్గారెడ్డి 3 లక్షల ఆర్థిక సహాయం చేస్తూ... సుష్మ ఆరోగ్యానికి తమవంతుగా ఆర్థిక సహాయం చేయాలని కోరారు..

# రైతులకు అండగా ఉంటాం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తణుకు : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ భరోసా ఇచ్చారు. మంగళవారం తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో ముంపునకు గురైన వరి చేలను పరిశీలించిన అనంతరం రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ నియోజవర్గంలో మొత్తం 300 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయాధికారులు నివేదిక ఇచ్చినట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే మంత్రి అచ్చెంనాయుడుతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో మాట్లాడి రైతులకు అన్ని రకాలుగా సహాయం అందించే

# ఫిర్యాదుదారునికి సంబంధించిన ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ లంచం11 వేల 500 తీసుకున్న అధికారి





**సిద్దిపేట జిల్లా న్యూస్ ఆగస్టు 26**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దస్తావేజులను ధృవీకరించడానికి, వాటి కొలతల తనిఖీ ప్రక్రియను పూర్తి చేసి వాటిని బిల్లుల మంజూరీ కోసం ఉన్నత అధికారులకు పంపడానికి" అధికారికంగా సహాయం చేసేందుకు" ఫిర్యాదుదారుని నుండి రూ. 11,500/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారుల చేతికి చిక్కిన సిద్ధిపేట జిల్లా మద్దూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయములోని, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఇంజనీరింగ్ సలహాధారుడు - బండకింది పరుశురాములు.

# భారీగా పట్టుబడిన డ్రగ్స్





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

హైదరాబాద్ బహదూర్‌పల్లి మహీంద్రా యూనివర్సిటీలో నార్కోటిక్ పోలీసుల తనిఖీలు గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులు అరెస్ట్.. నిందితుల నుంచి 1.15 కేజీల గంజాయి, 47 గ్రాముల ఓజీ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు..

# మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌పై కేసు నమోదు చేసిన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 26**

అజ్మీరా లక్ష్య అనే వృద్ధ రైతు యూరియా కోసం లైన్‌లో నిలబడి, సొమ్మసిల్లి పడి తీవ్రంగా గాయపడ్డ ఘటనపై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్‌పై కేసు నమోదు చేసిన తెలంగాణ మానవ హక్కుల కమిషన్.

# ఢిల్లీ కేంద్రంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ కొత్త నిర్ణయం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

1.సోషల్ మీడియా విభాగం బలోపేతం
2.అసెంబ్లీ సమావేశాలు కు హాజరుకానున్న మాజీ సీఎం వైఎస్ జగన్
3.దసరా నుంచి జిల్లాల పర్యటన.


# ఏపీ హైకోర్టుకు ముగ్గురు నూతన న్యాయమూర్తులు




**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 26**

ఏపీ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీపై రానున్నారు. ఏపీ హైకోర్టు లో న్యాయమూర్తులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన న్యాయమూర్తులు తిరిగి ఏపీ హైకోర్టుకు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సుప్రీమ్ కోర్టు కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 14 రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులను బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఏపీ హైకోర్టుకు ముగ్గురు జడ్జిలు బదిలీపై రానున్నారు. గుజరాత్, అలహాబాద్, కోల్ కతా హైకోర్టు జడ్జిలను సుప్రీంకోర్టు కొలీజియం రాష్ట్రానికి సిఫారసు చేసింది. దీంతో జస్టిస్ మానవేంద్రనాథ్ రాజ్ తో పాటు జస్టిస్ డి.రమేశ్, జస్టిస్ సుబేందు సమంత అమరావతిలోని హైకోర్టుకు బదిలీ అయ్యారు. కాగా ఈ ముగ్గురు న్యాయమూర్తు లు మరో రెండు రోజుల్లో బాధ్యతలు తీసుకోనున్నారు

# ప్రాణాలు తీసిన ప్రేమ వ్యవహారం!



**అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 26**

అనంతపురం జిల్లా కేంద్రం లో ప్రేమ వివాహారం ఓ యువతి ప్రాణం తీసింది ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. ట్రయాంగిల్ లవ్ స్టోరీలో జరిగిన వివాదం ఒక యువ తి ప్రాణాలను బలిగొంది. తమ సహోద్యోగితో ఉన్న ప్రేమ వ్యవహారం బయటపడటంతో.. అదే వ్యక్తి తో ప్రేమలో ఉన్న మరో యువతి నుంచి వచ్చిన బెదిరింపులకు భయపడి ఓ యువతి ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... సాయినగర్‌లోని దీపు బ్లడ్ బ్యాంకులో అరుణ్‌కుమార్, ప్రతిభ భారతి , స్వాతి లు మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్లుగా పనిచేస్తున్నారు. గత రెండేళ్లుగా అరుణ్ కుమార్, ప్రతిభా భారతి ప్రేమలో ఉన్నారు. వీరితోపాటే పనిచేస్తున్న పెనుకొండ మండలం గొందిపల్లికి చెందిన స్వాతి తో కూడా అరుణ్‌కుమార్‌కు పరిచయం ఏర్పడింది. అయితే, ఈ ముగ్గురిలో, అరుణ్ మొదటి ప్రియు రాలికి తెలియకుండానే స్వాతితో రహస్యంగా ప్రేమ వ్యవహారం నడిపాడు. కొంతకాలానికి అరుణ్, స్వాతిల ప్రేమ వ్యవహారం ప్రతిభాభారతికి తెలిసింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి గుర్రైన ఆమె నిన్న ఉదయం స్వాతికి ఫోన్ చేసి తీవ్రస్థా యిలో మందలించింది. "అన్నావదిన అంటూ నా ప్రియుడితోనే ప్రేమ నడుపుతావా? మీ ఇద్దరి విషయం నాకు తెలిసి పోయింది. ఈరోజు ల్యాబ్‌కు రా, నీ సంగతి తేలుస్తా" అంటూ బెదిరించింది. ఈ ఫోన్ కాల్‌తో స్వాతి తీవ్ర భయాందోళనలకు గుర్రైంది. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన స్వాతి తాను ఉంటున్న హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్ సిబ్బంది గమనించి వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించ గా..అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం



**విజయవాడ నివాస్ న్యూస్ ఆగస్ట్ 26**

విజయవాడఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్ కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం" అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# జ్వరాల సీజన్ వచ్చేసింది జర భద్రం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

హైదరాబాద్ శీతాకాలం రాక ముందే హైదరాబాద్ నగరంలో సీజనల్ జ్వరాలు ఎక్కువవుతున్నాయి. వర్షాలు వచ్చి, తగ్గిన తర్వాత ఉన్న పొడి వాతావరణంలో పలు రకాల వైరస్‌లు పెరిగి అనేక జ్వరాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ, ఇన్‌ఫ్లూయెంజా, చికన్ గున్యా లాంటి జ్వరాలు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటినుంచి నగరవాసులు తమను తాము కాపాడుకోవాలని.. వాటి లక్షణాలు గమనించుకుని జాగ్రత్త వహించాలని కామినేని ఆస్పత్రి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ఎం. స్వామి అన్నారు. "వర్షాలు వస్తూ, తగ్గుతూ ఉన్న ఈ తరుణంలో పలు రకాల జ్వరాలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా ఇన్‌ఫ్లూయెంజా, డెంగ్యూ, చికన్ గున్యా లాంటివి కనిపిస్తున్నాయి. వీటి లక్షణాలు కూడా ఇంతకుముందులా లేకుండా విభిన్నంగా కనిపించడం ఈసారి ప్రత్యేకత. డెంగ్యూలో మామూలుగా అయితే చేతులు, కాళ్ల నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవడం లాంటివి ఉంటాయి. కానీ, ఈ సీజన్‌లో వస్తున్నవాటిలో ముందుగా విరేచనాలు అవుతున్నాయి. ఒకటి రెండురోజుల తర్వాత జ్వరం వచ్చి అప్పుడు ప్లేట్‌లెట్లు పడిపోవడం లాంటివి కనిపిస్తున్నాయి. ఇన్‌ఫ్లూయెంజా కేసులు కూడా ఎక్కువగా ఉ ంటున్నాయి. వారానికి కనీసం ఐదు కేసుల వరకు ఒక్క కామినేని ఆస్పత్రికే వస్తున్నాయి. అలాగే చికన్ గున్యా కేసులూ విజృంభిస్తున్నాయి. నగరంలో వాతావరణ మార్పులు, వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం లాంటివి ఈ జ్వరాల వ్యాప్తికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దానికితోడు వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడంతో ఇప్పటికే ఎలర్జీలు లేదా సీఓపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) లాంటివి ఉన్న వారికి అయితే సమస్య చాలా తీవ్రంగా వస్తోంది. నగర ట్రాఫిక్‌లో ఒక్కసారి అలా బయటకు వెళ్లి వస్తే వెంటనే తీవ్రమైన దగ్గు, ఆయాసం లాంటివాటితో వారు బాధపడుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు ఊపిరితిత్తుల సమస్య కూడా వారిని వేధిస్తోంది" అని డాక్టర్ ఎం.స్వామి తెలిపారు.

డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ, "ఈ సమస్యలన్నింటి నుంచి నగరవాసులు తమను తాము రక్షించుకోవాలి. అందుకు ముందుగా అసలు ఎలాంటి జ్వరం లేకముందే ఫ్లూ టీకాలు గానీ, క్వాడ్రలెంట్ టీకాలు (నాలుగు రకాల వైరస్‌లపై పోరాడేవి) గానీ తీసుకోవాలి. మామూలుగా అయితే వాటి సామర్థ్యం 6-8 నెలల పాటు పనిచేస్తుంది. కానీ, తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఏడాది వరకు మళ్లీ టీకా తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముఖ్యంగా రద్దీ ప్రదేశాలకు వెళ్లడం మానుకోవాలి. ఇళ్లలోను, కార్యాలయాల్లోను ఎయిర్ ఫిల్టర్లు అమర్చుకోవడం మంచిది. రోజూ తప్పనిసరిగా ఆరేడు గ్లాసుల కాచి, చల్లార్చిన నీరు తాగాలి. నీరు బుడగలు వచ్చేవరకు కాచి, తర్వాత ఒక గంట చల్లార్చి వాటిని గాజు లేదా స్టీలు సీసాలో పోసుకుని తాగుతుండాలి. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు వాడడం కూడా మానేయాలి. బయటి ఆహారం వీలైనంత వరకు మానుకోవాలి. ఇంట్లో వేడిగా చేసుకున్న, తాజా ఆహార పదార్థాలను మాత్రమే తినాలి. దానివల్ల గ్యాస్ట్రో ఎంటరైటిస్ రాకుండా ఉంటుంది. రద్దీ ప్రదేశాలకు వెళ్లడం వీలైనంత వరకు మానుకోవాలి. బయటకు వెళ్లినప్పుడు తప్పకుండా మాస్కు ధరించాలి. ఏమైనా తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలి" అని చెప్పారు.

డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర, డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, "చాలామంది జ్వరం వచ్చినప్పుడు మొదటి రెండు మూడు రోజులు ఇంటివద్దే డోలో లాంటి టాబ్లెట్లు వేసుకుని తగ్గకపోతే అప్పుడు ఆస్పత్రికి వస్తున్నారు. దీనివల్ల తగిన పరీక్షలు చేయడానికి సమయం దాటిపోతుంది. అలా కాకుండా ఈ సీజన్‌లో వచ్చే జ్వరాలకు మాత్రం వీలైనంత వరకు వెంటనే వైద్యులను సంప్రదించాలి. అప్పుడు లక్షణాలు చూసి, అవసరమైన రక్తపరీక్షలు చేయించి వాటికి తగిన మందులు ఇవ్వడానికి వీలుంటుంది. డెంగ్యూ, చికన్ గున్యా, ఇన్‌ఫ్లూయెంజా లాంటి వేర్వేరు రకాల సమస్యలకు వేర్వేరుగా మందులు వాడాల్సి ఉ ంటుంది. ఈ జాగ్రత్తలు తీసుకుంటే నగర పౌరుల ఆరోగ్యం భద్రంగా ఉంటుంది" అని సూచించారు.

# విశాఖ జిల్లా అనకాపల్లి లో భారీ మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు!



**ఏపీ అనకాపల్లినివాస్ న్యూస్ ఆగస్టు 26**

అనకాపల్లి కేంద్రంలో ఈ ఏడాది వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్టీఆర్ క్రీడా మైదానం వద్ద 126 అడుగుల మట్టి గణపతిని సంపత్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.విశాఖపట్నం జిల్లా అనకాపల్లి పట్టణం ఇప్పుడు దేశం చూపును ఆకర్షిస్తోంది. ఇక్కడ 126 అడుగుల భారీ శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహం రూపుదిద్దుకుంటోంది. దేశంలోనే అతిపెద్దదైన ఈ విగ్రహం గిన్నిస్ బుక్‌లోకి ఎక్కవచ్చని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ?

ఈ విగ్రహాన్ని ప్రముఖ శిల్పి కామదేను ప్రసాద్ పర్యవేక్షణలో 30 మంది కార్మికులు దాదాపు నెలరోజులుగా తయారు చేశారు. ఈ వినాయకుడి విగ్రహం తయారీకి పది టన్నుల బంక మట్టిని వినియోగించారు. మండపం కోసం 90 టన్నుల సర్వే కర్రను ఉప యోగించారు. వినాయకుని వస్త్రధారణకు వివిధ రకాల రంగులు కలిగిన 150 తానులు వస్త్రం అవసరం అయింది అన్నారు.

విగ్రహం మండపం పనులు నేటికి పూర్తి కావచ్చింది వినాయక చవితి రోజున, అంటే ఈ నెల 27వ తేదీన ఉ త్సవాలు ఘనంగా ప్రారంభమవుతాయి. వచ్చే నెల 23వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ కాలంలో రోజుకో సాంస్కృతిక కార్యక్రమం, ఆధ్యాత్మిక పోటీలు నిర్వహిస్తారు. 5,000 మందికి పైగా శ్రీహరి సేన సభ్యులు భక్తుల సేవలో పాల్గొంటారు.?

ప్రతిరోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు ఉ ంటుంది.?అన్నదానం: సెప్టెంబర్ 22న 30 వేల మందికి అన్నదా నం ఏర్పాటు చేశారు.?నిమజ్జనం: సెప్టెంబర్ 23న విగ్రహం ఏర్పాటు చేసిన వద్దే నిమజ్జనం జరుగు తుంది.?ఈ ఉత్సవాలకు సుమారు 70 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అన్నారు...

దేశవ్యాప్తంగా 20 నుంచి 25 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుం టారని నిర్వాహకులు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అందరి సహకా %న%రంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నా మని కమిటీ కన్వీనర్ బుద్ధ భూలోక నాయుడు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మంత్రిసీతక్క ఆదేశాల మేరకు



**ములుగు నివాస్ న్యూస్ ఆగస్టు 26**

మంగళవారం అనగా మంగళవారంరోజున గోవిందరావుపేట మండల చల్వాయి, గోవిందరావుపేట, పసర, బుస్సాపూర్, గాంధీనగర్ మరియు లక్నవరం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయ నిది లబ్ధిదారుల వివరాలు

1. బేబీ సయ్యద్ షఫీ ఫాతిమా (1,75,000/-) రూపాయలు, బుస్సాపూర్ గ్రామం
2. ఇల్లందుల స్వరూప (37,500/-)రూపాయలు, చల్వాయి గ్రామం
3. పైడాకుల ఉమ (30,000/-) రూపాయలు, చల్వాయి గ్రామం
4. బత్తిని భీష్మ(35,000/-) రూపాయలు, చల్వాయి గ్రామం
5. మాలోత్ రిషి (19,500/-) రూపాయలు, గాంధీనగర్ గ్రామం
6. యాస రామచంద్రారెడ్డి (30,000/- రూపాయలు, గోవిందరావుపేట గ్రామం
7. మిడిదొడ్డి రమాదేవి (12,500/-) రూపాయలు, గోవిందరావుపేట గ్రామం
8. నిడుమోలు రామయ్య(25,000/-) రూపాయలు, లక్నవరం గ్రామం
9. పంజాల మంజుల (1,00,000/-) రూపాయలు, పసర గ్రామం గార్లతో పాటుగా మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు 4,64,500/- (నాలుగు లక్షల అరవై నాలుగు వేల ఐదు వందల రూపాయల) చెక్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ గార్లతో పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# బుధవారం 27వ తారీకు నుంచి నుంచి గణపతి నవరాత్రోత్సవాలు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

తెలంగాణ రాష్ట్రంలో వినాయక చవితి సంబరాలకు సన్నద్ధమవు తుంది, వినాయక చవితి వచ్చిందంటే చాలు ఊరు వాడంత సంబరాలే, తొమ్మిది రోజులపాటు గణేష్ మండపంలో ఊరు వాడ లో గణపతి బప్పా మోరియా అనే నినాదాల తో మారుమోగుతాయి, వినాయక చవితిని పురస్క రించుకుని బుధవారం నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు గణపతి నవరాత్రోత్స వాలు ఘనంగా నిర్వహిస్తా రు. హిందువులు జరుపుకునే పండగలలో వినాయక చవితి పండగకు విశిష్ట స్థానం ఉంది. పిల్లలు ఎంతో ఇష్టంగా జరుపుకునే పండగ. పెద్దలు పిల్లలుగా మారే పండగ. దేశ వ్యాప్తంగా వినాయక చవితి సందడి మొదలైంది. వినాయక పుట్టిన రోజైన బాద్రపద మాసం శుక్ల పక్షం చవితితిథి నుంచి 9 రోజుల పాటు గణపతిని పుజిస్తారు. ఇప్పటికే గల్లీ గల్లీలో గణపతి నవరాత్రి వేడుకల కోసం మండపా లను రెడీ చేస్తున్నారు. తెలంగాణ లో గణపతి వినాయక చవితి పండగ అంటే ఆబాల గోపాలం కోలాహాలంగా జరుపుకోవ డానికి రెడీ అవుతారు. ఇప్పటికే ఈ పండగ సందడి మొదలైంది. గల్లీ గల్లీ లో గణపతి మండపాలు వెలిశాయి . చవితికి వారం రోజులున్నా బొజ్జ గణప య్య భక్తుల హడావిడి మొదలైంది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే గణపతి మండపాలకు పోలీసులు అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసు శాఖ మండపాల ఏర్పాటు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వినాయక చవితి మండపాల అనుమతులపై ఎటువంటి వివాదాలు లేకుండా.. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా.. ఉండేలా తెలంగాణ పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండపాలు నిర్వహించే నిర్వాహకులు సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# కామంతో కళ్లుమూసుకుపోయి మైనర్ అఘాయిత్యం పోక్సో కోర్టు సంచలన తీర్పు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

ఇటీవల కాలంలో మానవత్వం మరిచిన కామాంధులు చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడి, హత్య చేసిన కేసులో నిందితుడికి పోక్సో కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మూడున్నరేళ్ల క్రితం మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కామాంధుడు మహమ్మద్ ఖయ్యూంకు 51జైలుశిక్ష విధించింది కోర్టు నల్లగొండ జిల్లా తిప్పర్తి మోడల్ స్కూల్లో ఓ మైనర్ బాలిక పదవ తరగతి చదువుతోంది. తిప్పర్తికి చెందిన మమ్మద్ ఖయ్యూం.. ప్రేమ పేరుతో బాలికను వేధింపులకు గురి చేశాడు. నవంబర్ 3, 2021న బస్ స్టాప్ వద్ద ఉన్న మైనర్ అమ్మాయిని షేక్ మహ్మద్ ఖయ్యూం బలవంతంగా బైక్ పై ఎక్కించుకుని పాడుబడ్డ ఇంట్లోకి లాక్కెళ్ళి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై తిప్పర్తి పోలీస్ స్టేషన్ డిసెంబర్ 5,2021 న వివిధ సెక్షన్ల కింద పోలీసులు ఖయ్యూంపై నమోదు చేశారు. 2022 నుండి పోక్సో కోర్టులో వాదనలు కొనసాగాయి. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్ కుమార్ వాదనలు వినిపించారు. దీంతో నిందితుడికి 51 ఏళ్ల శిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది నల్లగొండ పోక్సో కోర్టు. నిందితుడికి అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ ఎస్టీ కేసులో పదేళ్ళు, సెక్షన్ 506 (మైనర్ బాలికపై బెదిరింపులు) కేసులో మరో ఏడాది శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు నిచ్చింది. మొత్తం 51 ఏళ్ల జైలు శిక్షతోపాటు 8,500 రూపాయల జరిమానాను పోక్సో కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తి రోజా రమణి విధించారు. బాధితురాలికి 7 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పులో ప్రకటించింది. న్యాయస్థానానికి సరైన సైంటిఫిక్ ఎవిడెన్స్ సమర్పించడంతో.. శిక్ష నుంచి నిందితుడు తప్పించుకోలేక పోయాడని పోలీసులు చెబుతున్నారు.

# రేబీస్ సోకిందని పాపను చంపి తల్లి సూసైడ్



**మహబూబ్నగర్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 26**

మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అమానుష ఘటన యశోద(36) అనే మహిళ రేబీస్ సోకిందని తన మూడేళ్ల కూతురును చంపి తాను సూసైడ్. కుక్కలు ఎంగిలి చేసిన పల్లీలు తినడంతో పాపకు రేబీస్ సోకిందని అనుమానించిన తల్లి యశోద. టీకాలు వేయించినా అనుమానం పోలేదని, మతిస్తిమితం కోల్పోయిందని తెలిపిన యశోద భర్త. ఈ క్రమంలోనే పాపను చంపి తను ఉరివేసుకుందన్న యశోద భర్త

# ఏపీ వైద్య ఆరోగ్య శాఖలో 'డాక్టర్' కొలువులకు నోటిఫికేషన్




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

ఏపీ వైద్యారోగ్య శాఖలో 185 డాక్టర్ పోస్టుల నియామకం ఒప్పంద ప్రాతిపదికన చేపట్టనున్న నియామకాలు మొత్తం పోస్టుల్లో 155 ఎంబీబీఎస్, 30 స్పెషలిస్టు వైద్యుల ఖాళీలు పట్టణ ఆరోగ్య, ఆయుష్మాన్ కేంద్రాల్లో వైద్యుల నియామకం ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 10 వరకు దరఖాస్తుల స్వీకరణ ఆంధ్రప్రదేశ్‌లో వైద్య వృత్తిలో స్థిరపడాలనుకునే నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వైద్యారోగ్య శాఖ పరిధిలో ఖాళీగా ఉన్న 185 వైద్యుల పోస్టుల భర్తీకి తాజాగా ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాల్లో సేవలు అందించేందుకు ఈ నియామకాలను ఒప్పంద పద్ధతిలో చేపట్టనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, మొత్తం 185 పోస్టులలో 155 పోస్టులను ఎంబీబీఎస్ అర్హత కలిగిన అభ్యర్థులతో భర్తీ చేయనున్నారు. మిగిలిన 30 పోస్టులను స్పెషలిస్టు వైద్యుల కోసం కేటాయించారు. ఈ స్పెషలిస్టు ఖాళీలలో 14 చిన్న పిల్లల వైద్యుల (పీడియాట్రిషియన్) పోస్టులు, 3 గైనకాలజిస్టు పోస్టులు, 13 టెలిమెడిసిన్ హబ్ పోస్టులు


# గవర్నర్ల అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

గవర్నర్లకు అధికారాలు కట్టబెట్టే ఆర్టికల్ 200పై సుప్రీం సుదీర్ఘ విచారణ. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుంది. ఈ అంశం కొంత సమస్యాత్మకమే. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్దీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం. రాష్ట్రపతి లేవనెత్తిన 12 సందేహాలపై సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం విచారణ.

# ఆర్టీసీ బస్సుకు అగ్నిప్రమాదం?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

హైదరాబాద్ మెహదీపట్నం లో ఆర్టీసీ బస్సులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది, మంగళవారం ఉదయం మెహదీపట్నం బస్టాండ్ లో బస్సును ఆపి ఉంచడంతో బస్సులో ఒకసారి ఆ మంటలు చెలరేగాయి. అయితే ప్రమాద సమయంలో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది, భారీ ఎత్తున మంటలు ఎగిసిపడడంతో స్థానికులు పరుగులు పెట్టారు. మంగళవారం ఉదయం బస్ స్టాప్ వద్దకు రాగానే బస్సు స్టార్ట్ కాకపోవడంతో డ్రైవరు మరమ్మత్తుల కోసం పక్కకు నిలిపి రిపేరు చేస్తుండగా షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయని తెలుస్తుంది, వెంటనే అప్రమత్తమైన డ్రైవరు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపు చేశారు

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఉండి : యూరియా కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని ఆకివీడు వ్యవసాయ సహాయ సంచాలకులు కె.ప్రతాప్ జీవన్ అన్నారు. మంగళవారం ఉండి గ్రామంలోని మౌనిక ఫెర్టిలైజర్స్, సద్గురు ఆగ్రో కెమికల్స్, ఉండి విశాల సహకార పరపతి సంఘంలోని ఎరువుల దుకాణాలను స్థానిక మండల వ్యవసాయాధికారి నిమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కె.ప్రతాప్ జీవన్ మాట్లాడుతూ మండలంలో సుమారు 100 టన్నుల వరకు యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులెవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని దుకాణదారులకు సూచించారు. కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి తగినంత నిల్వలు ఉన్నాయని అన్నారు. స్టాకు రికార్డులను పరిశీలించారు.

# కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సంచలన కామెంట్స్



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 26**

కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కట్టుబడి ఉన్నా... వైసీపీ దిగజారుడు రాజకీయలు చేస్తూ ఆరోపణలు చేస్తున్నారు... ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వ అనుమతితో బ్లూ మెటల్ క్వారీని ఏర్పాటు చేసాం ఉదయగిరి నియోజకవర్గంలో నా కృషర్ ఉంది... నేను టీడీపీకి కోటి విరాళం ఇచ్చానని 2023 ఏప్రిల్ లో నా క్వారీపై దాడి చేపించారు 143 కోట్ల రూపాయల పెనాల్టీ విధించారు, నేను హైకోర్టు ని ఆశ్రయించా.... మొదటి తీర్పులోనే అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని హైకోర్టు చీవాట్లు పెట్టి నా క్వారీకి క్లీన్ చిట్ ఇచ్చారు... అప్పుడు క్లీన్ చిట్ ఇచ్చిన వైసీపీ ప్రభుత్వంలోని మాజీ మంత్రి కాకాణి ఇప్పుడు అవినీతి చేస్తున్నా అంటున్నారు.... పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రతాప్ రెడ్డి అసహ్యకరంగా రాజకీయాలు చేస్తున్నారు నేను ఎక్కడ దందాలు చేసిఉన్నా నేను నిరూపించుకోవడానికి సిద్ధంగా ఉన్న.... నా క్వారీకి ఎప్పుడు వెళ్లాలన్నా నేను అనుమతి ఇస్తా.... అలాంటిది తన నియోజకవర్గం కాకపోయినా నా క్వారీ వద్దకి ఇద్దరు రౌడీ షీటర్లని పంపించారు... వాళ్ళ చేతికి కత్తులు ఇచ్చి అడ్డొస్తే హతమార్చమని ప్రతాప్ రెడ్డి రౌడీ షీటర్లకి ప్రతి రెండు నిమాషాలకి ఒక సారి ఫోన్ చేశారు... 86 రోజులు జైల్లో ఉండి బయటకి వచ్చి సిగ్గులేకుండా మా గురించి కాకాణి మాట్లాడుతున్నారు ఉన్నవి లేనివి మాట్లాడడం కాకాణికి సరైంది కాదు... అన్నవరంకి వస్తా అని కాకాణి అన్నారు... నేను ఆహ్వానిస్తున్నా.... ముందు కావలి నుంచి ప్రారంభిద్దాం... మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చేసిన అవినీతి, అక్రమాలని ముందు చూపిస్తాం... ప్రతాప్ రెడ్డి నివాసం ప్రభుత్వ స్థలంలో ఉంది... నువ్ నిజమైన ప్రజాప్రతినిధివి అయితే అది ప్రభుత్వ స్థలం కాదని కాకాణి నిరూపించగలరా .... లిక్కర్ అమ్ముకున్న దాంట్లో కాకాణి, ప్రతాప్ రెడ్డిలు క్లాస్ మేట్స్ కాకాణికి, ప్రతాప్ రెడ్డికి నా గురించి మాట్లాడే అర్హత లేదు... నా క్వారీల్లో చిన్న పొరపాటు ఉన్నా ప్రజల నుంచి క్షమాపణ చేయడానికి సిద్ధంగా ఉన్న.... నా తప్పు నిరూపించకపోతే మీరు ఏమి చేస్తారో చెప్పండి... పోలీస్ స్టేషన్లో ఒక్క కేసు లేని క్లీన్ చిట్ ఉన్న వ్యక్తిని నేను, నా క్వారీపై డ్రోన్ కెమెరాలు ఎందుకు ఎగుర వేయాలి...ఉదయగిరి వైసీపీ నేతలు మాట్లాడలేదంటే మిమ్మల్ని మీ నేతలు ఎంత వ్యతిరేకిస్తున్నారో తెలుసుకోండి... ప్రభుత్వానికి టాక్సులు ఎగ్గొట్టే ప్రతాప్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు... 2021 లో సుభాని అనే వ్యక్తి షేర్ మార్కెట్ పేరుతో వ్యాపారం స్టార్ట్ చేశారు ప్రతాప్ రెడ్డి నివాసంకి కూతవేటు

దూరంలో ఆఫీస్ ఏర్పాటు చేస్తే ప్రతాప్ రెడ్డి అనుచరులు, పోలీసులు ప్రారంభించారు... 3 కోట్ల రూపాయల ఎన్నికల చందా సుభాని ప్రతాప్ రెడ్డి కి ఇచ్చారు సుభాని మనీస్కామ్ ని బయటపెట్టింది నేను... మీ హయాంలో మనీస్కామ్ జరిగితే మా మీద ఆరోపణలు చేస్తున్నారు... అభివృద్ధి కోసం మేము ముందుకు వెళ్తున్నాము.... కానీ మీరు అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారు...

గంజాయి అమ్మిన వ్యక్తి ప్రతాప్ రెడ్డి, ఇంజనీరింగ్ కాలేజీలో లిక్కర్ దాచిన ఘనత మీదే...కాకాణి ఎస్వీ రంగారావు, ప్రతాప్ రెడ్డి కమల్ హాసన్ లా యాక్షన్లు చేస్తున్నారు... మళ్ళీ అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారు.... మీకు అంత సీన్ లేదు... మిమ్మల్ని ప్రజలు తరిమికొట్టారు... మీ బాస్ జగన్ కి కూడా త్వరలో ఉంది..

# బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి





**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

మాసాయిపేట గ్రామంలో పిచ్చికుక్క 16 మందిని కరచిన సంఘటన గ్రామస్థుల్లో భయాందోళనలు కలిగించింది. బాధితులను మెరుగైన చికిత్స కోసం మెదక్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి బాధితులను పరామర్శించి, వారికి సమయానికి మెరుగైన వైద్యసేవలు అందించాలంటూ వైద్యులను కోరారు.

# భద్రాచలం చేరుకున్న పి డి ఎస్ యు విద్యార్థి పోరుబాట యాత్ర

**తెలంగాణలో పాలకులు మారినా ప్రభుత్వ విద్య అభివృద్ధికి నోచుకోవడం లేదు.**
**శిధిలావస్థలో ఉన్న భద్రాచలం జూనియర్ కళాశాలకు మరమత్తులు చేపట్టాలి**
**పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**
**పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగల శివ ప్రశాంత్**







**భద్రాచలం నివాస్ న్యూస్ ఆగస్ట్ 26**

తెలంగాణలో పాలక ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ విద్య అభివృద్ధికి నోచుకోవడం లేదని హై స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయి వరకు ప్రభుత్వ విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. మంగళవారం చేరుకున్న భద్రాచలంలో విద్యార్థి పోరుబాటయాత్ర సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన మీటింగ్ కు పి డి యస్ యూ రాష్ట్ర నాయకులు బి.సాయి అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంలో విద్య అభివృద్ధికి 15% నిధులు కేటాయిస్తామని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడుసార్లు ప్రవేశపెట్టిన బడ్జెట్లో 7 శాతానికి మించి బడ్జెట్ ను కేటాయించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, శిధిలావస్థలో ఉన్న పాఠశాల,కళాశాల భవనాలకు మరమ్మత్తులు చేపట్టకుండా, మరుగుదొడ్లు రక్షిత మంచినీటి సమస్య, విద్యార్థులకు కంప్యూటర్ విద్య లేమి, ప్రహరీ గోడల సమస్యలతో మరమ్మతులు చేయాలని కొట్టుమిట్టాడుతున్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాల్సింది పోయి మరింత సంక్షోభంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేస్తుందని అన్నారు. పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్రశాంత్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కొత్త మెనూ రూపొందించారు గాని దానికి సంబంధించిన మెనూ ప్రకారం కిరాణం అందించడంలో వైఫల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల శిధిలావస్థలో ఉందని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన తెలిపారు.

అదేవిధంగా భద్రాచలం కేంద్రంగా లా కాలేజ్ ని, ఇల్లందు కేంద్రంగా ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్,అబ్దుల్ గని, శ్రావణి, సంధ్య,విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# దత్తత తీసుకున్న పాఠశాలలో పల్నాడు కలెక్టర్ పరిశీలన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా : తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగ్గా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఉపాధ్యాయులను ఆదేశించారు. నరసరావుపేట పట్టణ సమీపంలో కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో తాను దత్తత తీసుకున్న శంకర భారతీపురం జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ మంగళవారం మరోసారి సందర్శించారు. ప్రతిఒక్క విద్యార్థితో మాట్లాడి విద్యాభ్యాస పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థుల అభ్యాసన స్థాయిని అంచనా వేసేందుకు సబ్జెక్టుల వారీగా వివిధ ప్రశ్నలు అడిగారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సిలబస్ పూర్తి చేయడం మీద కంటే పాఠాలు అర్థమయ్యేలా బోధించడం, ప్రాథమిక అంశాలపై పట్టు సాధించేలా చేయడంపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని చెప్పారు. వారంలో కనీసం రెండసార్లు ఈ పాఠశాలను సందర్శించి బోధనా పద్ధతులను సమీక్షించాలని డిఇఒ చంద్రకళను ఆదేశించారు.

# నేటి నుంచి ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఉదయం 10 గంటలకు విజయవాడ తూర్పు నియోజకవర్గంలో.. మధ్యాహ్నం 12 గంటలకు పెనమలూరు నియోజకవర్గంలో.. రేషన్ కార్డులు పంపిణీ చేయనున్న మంత్రి నాదెండ్ల స్మార్ట్ కార్డులు రేషన్ షాపుల దగ్గర అందజేత


# దశాబ్దాల కల నెరవేరిన వేళ..



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

ఎక్కడ శ్రీశైలం.. ఎక్కడ కుప్పం.. ఇది కేవలం చంద్రబాబు గారికే సాధ్యం.. కృష్ణా జలాలు చూడగానే, కుప్పం రైతాంగం సంబరాలు.. ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రం చివర ఉన్న కుప్పానికి, కృష్ణా జలాలు తీసుకుని వెళ్ళిన చంద్రబాబు గారు.

# ఓటర్ల జాబితా విడుదల చేసిన ఎలక్షన్ కమిషన్



TELANGANA STATE ELECTION COMMISSION
1st Floor, DTCP Building, A.C. Guards, Hyderabad
NOTIFICATION

No.548/TGSEC-PR/2025 Dated:26.08.2025

In exercise of the powers conferred under Article 243-K of the Constitution of India read with Sections 10 and 11 of Telangana Panchayat Raj Act, 2018, the State Election Commissioner, Telangana hereby, directs all the District Panchayat Officers to Prepare and Publish the Photo Electoral Rolls on **02.09.2025** of all Gram Panchayats in the notified in Schedule-VIII under Section 4 read with Section 3 of Telangana Panchayat Raj Act, 2018, as amended from time to time by adopting the Photo Assembly Constituency Electoral Rolls in toto w.r.t. 01.07.2025 as the qualifying date, as per schedule given below, duly indicating the Ward division as per the procedure mentioned in Section 11(4) of Telangana Panchayat Raj Act, 2018 in **Form –I.**

| Sl. No. | Stages of Preparation and Publication of Electoral Rolls of Gram Panchayats | Schedule |
|---|---|---|
| 1. | Preparation of Draft Photo Electoral Rolls of Gram Panchayats and display Ward wise Electoral Rolls at Gram Panchayat and Mandal Praja Parishad office on: | 28.08.2025 |
| 2. | Meeting with representatives of Political Parties at District level by the District Election Authorities: | 29.08.2025 |
| 3 | Meeting with representatives of Political Parties at Mandal level by concerned MPDOs: | 30.08.2025 |
| 4. | Receipt of objections if any on re-arrangement of Rural Assembly voters into Ward wise Gram Panchayat Electoral Rolls: | From 28.08.2025 to 30.08.2025 |
| 5. | Disposal of objections by the DPO: | 31.08.2025 |
| 6. | Final Publication of Ward wise Photo Electoral Rolls of Gram Panchayats by the District Panchayat Officer: | 02.09.2025 |

Sd/- I. RANI KUMUDINI
State Election Commissioner

To
All the District Panchayat Officers & Addl. District Election Authorities in the State
All the MPDOs & Asst. District Election Authorities in the State.
All the Chief Executive Officers & Addl. District Election Authorities in the State

Copy to:
All the Collectors and District Election Authorities for necessary action except Hyderabad and Medchal Malkajgiri Districts
All the Additional Collectors (Local Bodies) and Addl. District Election Authorities except Hyderabad and Medchal Malkajgiri Districts
The Director, Panchayat Raj & Rural Employment & Election Authority, Telangana, Hyderabad for follow up action.
The Principal Secretary to Government, PR & RD Department, Telangana, Hyderabad.

//Attested//
Joint Secretary

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 26**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్.

# మడి చేస్తున్న డాక్టర్లు ఇంజన్ లో ఇరుక్కుపోయిన మడి జంపన్న



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 26**

మంగళవారంరోజు గడ్డోరుగట్ట గ్రామ సమీపంలో మడకం సమ్మయ్య అనే రైతు వ్యవసాయ భూమిలో నాటు పెడతానికి దమ్ము చేస్తున్న ట్రాక్టర్ దమ్ము మడిలో దిగిపోవడం జరిగింది. పెద్దనల్లబల్లి కి చెందిన ఇరప జంపన్న అనే వ్యక్తి ట్రాక్టర్ తిరగలపడి ట్రాక్టర్ ఇంజిన్ లోపల ఇరుకపోవడం జరిగింది. మూడు ట్రాక్టర్ల సహాయంతో బయటికి తీసుకుని క్షతగ్రతుకు తక్షణమే ఉటావుటీగా గ్రామస్తులు అక్కడకి చేరుకొని వారి సహాయంతో బయటికి తీసి అస్వస్థకు గురైన వ్యక్తినీ ప్రధానంగా వైద్య శిబిరానికి తరలించుకొని తీసుకువెళ్లారు.


# కంప్యూటరైజెసన్ 100% పూర్తి డిసిసిబి మేనేజర్ శ్రీనివాసరావు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధిఆగస్టు 26 :గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రక్రియ వందశాతం పూర్తయ్యిందని, కాట్రేనికోన డిసిసిబి మేనేజర్ పీతల శ్రీనివాస రావు పేర్కొన్నారు.మండల పరిధిలోని కందికుప్ప సొసైటీ కార్యాలయంలో చైర్ పర్సన్ నూకల మూర్తి అధ్యక్షతన కంప్యూటరైజషన్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి బిఎం శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాబోయే రోజులలో సొసైటీ కార్యక్రమాలు ఆన్ లైన్ లో జరుగుతాయన్నారు.సంఘం పరిధిలోని సభ్యులు మరణిస్తే అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని రైతులు కోరారు.అలాగే సొసైటీలో అందిస్తున్న పౌర సేవలను ప్రజానీకం సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు..అనంతరం చైర్ పర్సన్ నూకల మూర్తి,సభ్యులు కాలాడి వీరబాబు,బొంతు శివశంకర్ ఆధ్వర్యంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావుకి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సూపర్ వైజర్ పేర్నిడి జయశ్రీ,రైతులు నూకల కొండలరావు,దుర్గ బాబు,తాడి బాబా సురేంద్ర నాథ్,పాలెపు చినసత్యం,సత్యానందం,గుద్దటి మంగారావు,నాగళ్ళ వాసు,గోనెమడతల మహేష్,సీఈఓ యర్రంశెట్టి రామచంద్రరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గీతాంజలి స్కూల్స్ విద్యార్థుల వినాయక చవితి వేడుకలు





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి స్థానిక గీతాంజలి స్కూల్స్ విద్యార్థులు వినాయక చవితి వేడుకలు పురస్కరించుకొని గణపతి రూపంలో చేసిన మానవహారం విశేషంగా అలరించింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ కృష్ణవేణి మాట్లాడుతూ చిన్నారులకు ఎంతో ఇష్టమైన పండుగలలో వినాయక చవితి ఒకటి అని ఈ పండుగని ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు అని అందుకే చిన్నారుల ఆనందం కోసం ఈ గణపతి మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఆలాగుననే ప్రతి ఒక్కరూ ఈ వినాయక చవితి సందర్బంగా కెమికల్స్ తో తయారు చేసిన విగ్రహాలు మరియు ప్రతిమలు కాకుండా మట్టితో తయారు చేసిన విగ్రహాలు మరియు ప్రతిమలనే వాడి పర్యావరణ పరిరక్షణ కొరకు సాయపడవలసినదిగా కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక ప్రతిమలు పంపిణీ



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26: నల్లా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెండి, బంగారు వర్తక సంఘం షరాబులు వినాయక పందిరి లో నల్లా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నల్లా పవన్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, వాకర్స్ క్లబ్ ఏవీపీ గోకరకొండ నాగేంద్ర చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనాలు,రంగులతో తయారుచేసిన వినాయక విగ్రహాలను కాలువల నీటిలో కలపడం వలన నీరు కలుషితం అవుతుందని అందువలన మట్టి వినాయకుడిని పూజించాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అరిగెల నాని, మేడిచర్ల త్రిమూర్తులు, వలవల శివరావు, నూకల సత్యనారాయణ,పేరి లక్ష్మీ నరసింహం, నాగ నవీన్, పెదమళ్ళ మణికంఠ, నల్లా దుర్గారావు, గోకరకొండ గంగన్న స్వామి, పాల్గొన్నారు.

# దివ్యాంగుల అనాథాశ్రమంలో అన్న ప్రసాదం వితరణ



అమలాపురం.నివాస్ న్యూస్ ప్రతినిధి ఆగస్టు 26: రాజోలు మనోజ్ మానసిక దివ్యాంగుల అనాథాశ్రమంలో నగరం గ్రామానికి చెందిన జాలం జ్యోతి పుట్టినరోజు సందర్భంగా భర్త శ్రీనివాస్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డీ మంగ, శ్రీనివాస్ చింత సోని హరిప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ బత్తుల రాణి, కొమురం లక్ష్మి కాంతమ్మ గురించి మాట్లాడే అర్హతే నీకు లేదని హెచ్చరించిన ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని

**ములుగు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 26**



నీకు నిజంగా ధైర్యం ఉంటే ములుగు గట్టమ్మ దేవాలయం వద్దకు రా.. చర్చకు మేము సిద్ధం మీరు సిద్ధం అయితే రా.

ఇర్ప విజయ సీతక్క దగ్గర పైసలు తీసుకున్నది అని మేము అనలే దు

నమ్మక ద్రోహం చేసింది అని అంటున్నాం...

ఇర్ప విజయ కుమార్తె వివాహం దగ్గరుండి మరి సీతక్క చేయించిన సందర్భముగా సీతక్ ఋణం తీర్చుకోలేను అని అన్న మాట వాస్తవమో కాదో మీ ఇర్ప విజయను అడిగి తెలుసుకో

మీకు పైసలు గొప్పవేమో కానీ మాకు మాట గొప్పది...

ఇచ్చిన మాటను తప్పినందుకు గాను మేము నమ్మకద్రోహి అంటున్నాం...

మాటను గౌరవించే మనుషులం కాబట్టి అడుగుతున్నాం...

ఇచ్చిన మాట తప్పినపుడే ఆమె విలువ ఏంటో అందరికీ అర్థమవుతుంది...

ఉప్పు పుట్నాలకు కాదు విజయ కనీసం ఉప్పుకు కూడా పనికి రాని వ్యక్తి...

మేము అడిగింది ఏంటి మీరు చెప్పింది ఏంటి..?

దళిత ముఖ్యమంత్రి ఏమైంది, దళితులకు మూడు ఎకరాల భూమి ఏమైంది, కేజీ టూ పీజీ ఉచిత విద్య ఏమైంది, హైదరాబాద్ మరియు వరంగల్ నగరాలు సింగపూర్, ఇస్తాంబుల్ ఏమైంది అని అడిగితే కాకమ్మ కథలు చెప్తున్నారు...

2023 వ సంవత్సరంలో వరదల్లో ఇళ్లు, వాకిళ్ళు, పంట పొలాలు కొట్టుకుపోతే వారికి ఇచ్చిన నష్టపరిహారం ఎంత అని అడిగితే చనిపోయిన ప్రాణాల గురించి చెప్తున్నారు ఏంటో...

మీకు కనీస అవగాహన ఉంటే వరదల్లో చిక్కుకొని ప్రాణ నష్ ఇచ్చినం అని అంటున్నారు...

ఓ మీ దృష్టిలో ప్రాణం ఖరీదు ఐదు లక్షల రూపాయలు అన్నట్లు...

వర్షాకాలం ముంపు ప్రాంతాల ప్రజల మీద సరైన అవగాహన లేకనే, సరైన ప్రణాళిక లేకపోవడం వల్లనే ప్రాణ నష్టం జరిగింది...

లక్షల ఎకరాలు వరదల దాటికి కొట్టుకుపోతే మీ జ్యోతమ్మ ఏం చేసింది...

ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం అందించలేదు...

వరదల వల్ల కూలిపోయిన ఇండ్లకు ఎందుకు రెండు పడకల గది ఇండ్లు ఇవ్వలేదు...

నిన్న మాట ఇచ్చి మోసం చేసి, నమ్మించి నయవంచన చేసిన ఇర్ప విజయ రేపు మిమ్మల్ని మోసం చేయదని గ్యారంటీ ఏమైనా ఉందా...

ఉంటే రా చర్చిద్దాం...

జాతీయ విపత్తు ప్రతిస్పందన ప్రకృతి వైపరీత్యాల వలన ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలిగితే ఆ ప్రాంతానికి కేంద్రం ఇస్తుంది...

పిట్టల దొర లాగా కేసీఆర్ వరదల సమయంలో భద్రాచలం వచ్చి, పంటలకు నష్టపరిహారం కల్పిస్తా అని మాట ఇచ్చి ఎందుకు నష్టపరిహారం ఇవ్వలేదు...

నీ దగ్గర ఆధారాలు ఉంటే రా ఇక్కడ నిగ్గు తేలుద్దాం...

ఇకనైనా గత పది సంవత్సరాల కాలంలో అసలు మీ జ్యోతమ్మ తెచ్చిన నిధులు ఎన్ని?

జెడ్పీ నుండి ఆమె తెచ్చిన నిధులు ఎక్కడ ఖర్చు చేశారు...

ఆమె సొంత ఊరులో అయిన ఆమె నిధుల నుండి ఒక రోడ్డు అయిన పోయిందా...

నీ దగ్గర ఉంటే చర్చకు రా...

మొన్నటి దాకా మా పార్టీలో ఉండి పార్టీ మారిన వారు కూడా మా జిల్లా అధ్యక్షురాలు గురించి మాట్లాడుతున్నారు...

అమరుడైన శ్రీకాంత చారి తల్లికి కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదు, తన కూతురు కవితకు ఎందుకు ఇచ్చాడో దమ్ముంటే రా చెప్పుదువు...

చర్చలో కూర్చుందాం పదేండ్ల పాలనలో బి.ఆర్.ఎస్.పార్టీ చేసిన అభివృద్ధి ఏంటి?

పంతొమ్మిది నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటి అనేది నేను చెప్తా...

మా లక్ష్మీ కాంతమ్మ ఇవ్వాళ 12:00 గంటలకు ఏటూరునాగారం అంబేద్కర్ విగ్రహం వద్దకు చర్చకు రమ్మని చెప్పింది...

దమ్ముంటే చర్చకు రావాలి కానీ సామాజిక మాధ్యమాల్లో మేము సిద్ధం మీరు సిద్ధమా ఏంటి ఇది...

ఇంకా గంట సమయం ఉంది ములుగు గట్టమ్మ దేవాలయం వద్దకు నేను 6:00 గంటలకు వస్తా నువ్వు కూడా వస్తె మీ పది సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుకుందాం...

ఆ తరువాత మా పంతొమ్మిది నెలల పాలన గురించి మేము మాట్లాడతాం...

అటవి హక్కుల చట్టం తెచ్చి పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ...

నా దగ్గర రుజువులు ఉన్నాయి.. నీకు ఒకవేళ తెలియకపోతే కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన పోడు రైతులను నేను పట్టుకుని వస్తా...

చర్చలో కూర్చుందాం...

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పోడు హక్కు పత్రాలను రద్దు చేసి పోడు భూముల రైతుల మీద అటవి అధికారులతో దాడి చేయించిన క్రూరమైన పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ...

నా దగ్గర సాక్ష్యాలతో సహా ఉన్నాయి మీకు దమ్ముంటే చర్చకు రండి...

మీ పదేండ్ల పాలనలో వరదల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎంత ఇచ్చారో దమ్ము ఉంటే చెప్పండి...

కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ...

ఇవ్వాళ జ్యోతమ్మ ప్రాథమిక విద్యను అభ్యసించిన అది కాంగ్రెస్ పుణ్యమే...

ఉన్నత విద్యను అభ్యసించిన కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఫీజ్ రీ ఇంబార్సుమెంట్ పుణ్యమే...

అసలు కాంగ్రెస్ పార్టీ లేకపోతే ఆమె లేనే లేదు.చర్చకు నేను సిద్దంగా ఉన్న, మీరు సిద్ధంగా ఉంటే గట్టమ్మ దేవాలయం వద్దకు రండి... చర్చిద్దాం...

# సాగర్‌కు తగ్గిన వరద



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయపురిసౌత్ : శ్రీశైలం జలాశయం నుండి నాగార్జున సాగర్ జలాశయానికి వరదనీటి ఉధృతి తగ్గింది. సాగర్‌కు ఎగువన శ్రీశైలం నుండి 161971 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా అదేమొత్తంలో నీటిని కిందికి విడుదల చేస్తున్నారు. ఇందుకుగాను నాగార్జునసాగర్ 14 క్రస్ట్ గేట్లను 5 అడుగుల వకు ఎత్తారు. కుడి కాల్వకు 9387 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8807 క్యూసెక్కుల, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33739 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 2400 క్యూసెక్కులు, వరద కాల్వకు 300 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 585.90 అడుగుల వద్ద ఉంది. ఇందులో నిల్వ ఉన్న నీరు 300.0315 టీఎంసీలకు సమానం.

# ఉండాల్సింది 25 మంది.. ఉన్నది ఆరుగురు

విజయపురిసౌత్ : ప్రభుత్వ మేనేజ్ మెంటకు సంబంధించిన విజయపురిసౌత్, గురజాల, వినుకొండ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, ప్రత్యేకించి సబ్జెక్టు టీచర్లు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మూడు పాఠశాలల్లోని కొంతమంది విద్యార్థులైతే ప్రైవేటు పాఠశాలల్లో చేరుతున్నారు. ప్రమోషన్ జాబితాలో ఈ మూడు పాఠశాలలకు ఉపాధ్యాయులు రావడం లేదు. ప్రభుత్వం మేనేజ్‌మెంట్‌లో ఇవ్వడానికి సరిపడా డీఎస్సీద్వారా కూడా మరలా ప్రమోషన్ ఎస్‌జిటిలు కూడా లేరు. ప్రస్తుత అన్ని ఖాళీ పోస్టులు చూపించక పోవడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు లేకతీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. పల్నాడు ప్రాంతాలో చదివే పిల్లలు ఎక్కువగా పేద మరియు వెనుకబడిన వర్గాలకు చెందినవారు. వీరి భవిష్యత్తు మెరుగుపడాలంటే ప్రస్తుత డీఎస్సీలో అన్ని ఖాళీ పోస్టులను భర్తీ చేయవలసి ఉంది. ముఖ్యంగా విజయపురిసౌత్ మారుమూల గ్రామమైనందున ఇక్కడకు ఉపాధ్యాయులు రావడం లేదు. 2018 డీఎస్సీలో 2 పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. ప్రస్తుతం 13 ఖాళీలు ఉన్నాయి. నలుగురు మాత్రమే పని చేస్తున్నారు. వీరు 400 మంది విద్యార్థులకు ఎలా బోధన చేస్తారనే ప్రశ్నలు వస్తున్నాయి. గురజాలలో 16 మంది ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉండగా ఆరుగురు, వినుకొండ ప్రభుత్వ పాఠశాలలో 25 మంది ఉపాధ్యాయులు గాను ఆరుగురు మాత్రమే పని చేస్తున్నారు.

# అమరావతి మండలం యండ్రాయి గ్రామంలో గల చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్







అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధిపల్నాడుజిల్లా అమరావతిమండలంలోని కార్యకర్తలు నాయకులుగ్రామస్థులు,అధికారులతోతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యేఇదే స్ఫూర్తితో నియోజకవర్గంలోని అన్నీ గ్రామాల్లో చెరువులు,ఇళ్ళ వద్ద మొక్కలు పెంచాలని సూచించినఎమ్మెల్యేఅమరావతి మండలం రాజధానిలో కలిసిన తర్వాత మండలం లోని అన్నీ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యేజిల్లాల విభజన తర్వాత టెంపుల్ టౌన్ అమరావతిలో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యేనియోజకవర్గాల పునర్విభజన జరిగితే అమరావతి ప్రాంత నియోజకవర్గానికి అమరావతి పేరును పెట్టేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.అధికారులు గ్రామాలలో చెరువుల అభివృద్ధికి ప్రభుత్వాలు ఇచ్చే పథకాలను గ్రామ సభలను ఏర్పాటు చేసి వివరించి గ్రామస్థులను చైతన్య వంతులను చేయాలన్న ఎమ్మెల్యేప్రతి మొక్క మనుషులకు అన్నివిధాలా మేలు చేస్తుంది కాబట్టి చెరువు ప్రాంతాల్లోనే కాకుండా ఇళ్ల వద్ద కూడా మొక్కలను పెంచాలని సూచించిన ఎమ్మెల్యే కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మదర్ థెరీసా సేవలు ప్రపంచానికే ఆదర్శం అన్న జాస్తి సేవా సదన్ ఆధ్వర్యంలో ఘనంగా 115 వ జయంతి వేడుకలు





అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి పేదవారి పట్ల ప్రేమ, కరుణ, దయ, జాలిచూపినగొప్పమానవతామూర్తినోబెల్ అవార్డు గ్రహీత, భారతరత్న మదర్ థెరిస్సా 115 వ జయంతి వేడుకలు గుంటూరు లోని భరతపేట మూడో లైన్ లో సేవా సదన్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, సేవా సదన్ అధ్యక్షులు మరియు అన్నదాన సమాజం మాజీ చైర్మన్ మిరియాల గోపి కుమార్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారుఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రపంచానికే ఆదర్శవంతురాలైన మదర్ థెరిస్సాని స్మరణకు తెచ్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎటువంటి తారతమ్యాలు, వ్యత్యాసాలు లేకుండా ప్రజలకు సేవలందించారని కొనియాడారు. పేదవాళ్లు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నవారు, ఎయిడ్స్, కుష్టు రోగులు మంచానికే పరిమితమైన రోగులకు మదర్ థెరిస్సా మానవతా దృక్పథంతో నిస్వార్థ సేవలందించారని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు గుర్తు చేశారు. మానవతా మూర్తి మదర్ థెరీసాను స్ఫూర్తిగా తీసుకొని సేవాసదన్ ను స్థాపించి ఉచిత మెడికల్ క్యాంపులు ఉచిత మందులు పంపిణీ పేద ప్రజలకు అందిస్తూ నిస్వార్థ సేవలు చేస్తున్న మిరియాల గోపి కుమార్, మిరియాల ప్రసాదరావు సేవలు అభినందనీయమని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కొనియాడారు సేవా సదన్ అధ్యక్షులు మిరియాల గోపి కుమార్ మాట్లాడుతూ మదర్ తెరిసా జీవితం అంతా మానవ సేవ కే అంకితమైందని, మురికివాడల్లో ఉన్న చిన్నారులను, కుష్టు రోగులను అక్కున చేర్చుకొని సేవలు చేశారన్నారు నేటి యువత ఆదర్శంగా తీసుకొని అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మిరియాల గోపి కుమార్, భారతి సంస్కృతిక సంగీత కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు, యం వెంకటస్వామి, కంబాల బాబురావు , నూతలపాటి వెంకటేశ్వరరావు , శివప్రసాద్, అబ్దుల్ ఖాదర్ , గోలి సత్యనారాయణ , డి రాజశేఖర్ , వివిబి ఆచారి, అన్నం రమేష్, చింతా వాసు , కొండ కోటిరెడ్డి , ఆవుల రాము , తదితర పెద్దలు పాల్గొని మాతృమూర్తి మదర్ థెరిస్సా కు ఘన నివాళులు అర్పించారు

# అంతర్జాతీయ వర్క్ షాప్ లో గుడ్లవల్లేరులోని ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు, విద్యార్థిని విజయం




గుడ్లవల్లేరు నివాస్ న్యూస్ ప్రతినిధిగుంటూరులోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో ఈనెల 21 నుండి 23 తేదీలలో నిర్వహించిన అంతర్జాతీయ వర్క్ షాప్ నెక్స్ట్ జెన్ బయో కనెక్ట్ 2-25 లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డి లావణ్య, బీఫార్మసీ 4వ సంవత్సర విద్యార్థిని ఎన్ త్రివేణి విజయం సాధించారు. ఈ వర్క్ షాప్ లో డీ లావణ్య ఆల్వారిన్ అనే ఔషధ మోతాదుని కనిపెట్టే పద్ధతులపై ఈ పోస్టర్ని ప్రదర్శించి రెండవ బహుమతిని గెలుచుకుంది. అలాగే ఎన్ త్రివేణి ఈ పోస్టర్ ని ప్రదర్శించి రెండవ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన వారికి మోమెంటు, ప్రశంసా పత్రంతో పాటు 500 రూపాయల నగదు బహుమతిని అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా డి లావణ్యను, ఎన్ త్రివేణిను కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు డాక్టర్ షేక్ అమీనాభి, డాక్టర్ పి రవిశ, అభినందించారు.

# వికలాంగులను వేధిస్తున్న కూటమి ప్రభుత్వం

గుంతకల్లు : వికలాంగుల పింఛన్లు తొలగిస్తే ఉద్యమాలు చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ రీ వెరిఫికేషన్ పేరుతో లక్షలాది మంది వికలాంగులకు మనోవేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వీరి ఆత్మహత్యలను ప్రభుత్వ హత్యలుగా పరిగణించాలని ఆయన ఆరోపించారు. కళ్ళు కనిపించని, కాళ్లు లేని వారిని, మతి స్థిమితం లేని వారిని అనర్హులుగా పరిగణించి వారికి నోటీసులు ఇప్పించి వారిలో భయాందోళన సృష్టించి వారి చావుకు కారణమైన ఈ ప్రభుత్వ నిర్ణయాలు ఎప్పటికీ సరికావున్నారు. ప్రభుత్వం నిర్ణయం వల్ల కుటుంబ పోషణతో ఉన్న వికలాంగులు కొంతమంది అయితే, వారి పెన్షన్ తోనే వారికి వైద్య పరీక్షలు నిర్వహించే మరి కొన్ని కుటుంబాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల కుటుంబ పోషణ భారంగా మారడంతో ఆ వృద్ధ వికలాంగులను, రోడ్డుపై నో, దేవాలయాల ముంగిట వదిలేసిన దుస్థితి దాపరించిందని ఆయన తీవ్ర మానసిక వేదన వ్యక్తం చేశారు.

# పవన్ కళ్యాణ్ నుంచి ఆ విషయం నేర్చుకోవాల్సిందే!



హీరోయిన్లు ఎవరైనా సరే టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్తారు. కానీ నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. నిధి అగర్వాల్ మాత్రం బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చి ఇక్కడే సెటిలైపోయింది. మున్నా మైఖేల్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమకు పరిచయమైన నిధికి ఆ సినిమా తర్వాత తెలుగులో అవకాశాలొచ్చాయి. దీంతో అమ్మడు టాలీవుడ్ లోనే సినిమాలు చేసుకుంటూ ఇక్కడే ఉండిపోయింది. తాను ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా వచ్చానని, సినిమాల్లోకి రావడమే తనకు సక్సెస్ తో సమానమని చెప్తున్న నిధి, తాను నమ్మిన కథలను మాత్రమే సెలెక్ట్ చేసుకుని, వాటిపైన మాత్రమే ఫోకస్ చేస్తానని అంటోంది. వరుసగా కమర్షియల్ సినిమాలు చేయడానికి తానేమీ హీరోని కాదని, ఒకవేళ అలా చేసినా అన్నీ ఒకే తరహా సినిమాలు చేస్తున్నానని విమర్శిస్తారని, అందుకే గొప్ప కథలను ఎంచుకుని మరీ చేస్తున్నట్టు నిధి పేర్కొంది అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి యంగ్ హీరోలతోనే సినిమాలు చేసుకుంటూ వచ్చిన నిధి ఒక్క స్టార్ హీరోతో కూడా కలిసి నటించింది లేదనుకుంటున్న టైమ్ లో అమ్మడికి ఒకేసారి పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లుతో పాటూ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో అవకాశాలొచ్చాయి. ఒకేసారి ఇద్దరు స్టార్ హీరోల సరసన ఛాన్స్ రావడంతో నిధి కెరీర్ టర్న్ అయిపోతుం దనుకున్నారంతా. కానీ ఆ సినిమాలు ఇప్పటివరకు రిలీజైంది లేదు. ఏదో కారణాలతో సినిమాలు వాయిదాల మీద వాయిదాలు పడుతుండటంతో చేసేదేమీ లేక నిధి ఆ సినిమాల రిలీజుల కోసం వెయిట్ చేస్తుంది. ఇదిలా ఉంటే ఆ ఇద్దరు హీరోలతో కలిసి నటించిన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ ను నిధి తాజాగా ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. లైలా స్థానం ఎంతంటే? వీరమల్లు కోసం తాను ప్రత్యేకంగా గుర్రపు స్వారీ, కథక్ నేర్చుకున్నానని, పవన్ తో కలిసి నటించే అవకాశం రావడమే తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పిన ఆమె, ఆయన సెట్స్ లో ఉన్నప్పుడు ఎంతో ఏకాగ్రతతో ఉంటారని, యాక్షన్ అని చెప్పగానే చుట్టుపక్కల ఏం జరుగుతుందో కూడా పట్టించుకోకుండా తన పాత్రలోకి వెళ్తారని, ఆయన్ను చూసి ఆ క్వాలిటీని అలవాటు చేసుకోవాలనుకుంటున్నట్టు చెప్పింది నిధి.

# సెకండ్ ఇన్నింగ్స్ కి రెడీ అంటున్న ముద్దుగుమ్మ..!




బెంగళూరు భామ ప్రణీత నటించిన తక్కువ సినిమాలతోనే తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. స్టార్ హీరోయిన్ క్రేజ్ తెచ్చుకోకపోయినా సరే ప్రణీత అంటే ఇష్టపడే ప్రేక్షకులు కూడా ఉన్నారని చెప్పొచ్చు. కన్నడంలో పోకిరి రీమేక్ సినిమాతో తెరంగేట్రం చేసిన ప్రణీత తెలుగులో కూడా సినిమాలు చేసింది. యువ హీరోలు తనీష్ రామ్ సినిమాల్లో నటించిన ప్రణీత సుభాష్ పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాలో కూడా నటించి మెప్పించింది. ఓ పక్క సినిమాలు చేస్తూనే సడెన్ గా అమ్మడు పెళ్లి చేసుకుని షాక్ ఇచ్చింది. బిజినెస్ మెన్ నితిన్ రాజ్ తో ప్రణీత పెళ్లి అందరిని సర్ ప్రైజ్ చేసింది. ప్రణీతకి అప్పుడే పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేకపోయినా నితిన్ రాజ్ పెళ్లి ప్రపోజల్ తెచ్చే సరికి ఆమె కాదనలేకపోయిందట. ఈ జూన్ లో ఒక బేబీకి కూడా జన్మనిచ్చింది ప్రణీత. ఆఫ్టర్ మ్యారేజ్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రణీత కరోనా లాక్ డౌన్ టైం లో తన సోషల్ యాక్టివిటీస్ తో ప్రేక్షకులను అలరించింది. తనవంతు సాయంగా కొవిడ్ లాక్ డౌన్ టైం లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసింది ప్రణీత. ఇక ఇప్పుడు ప్రణీత మళ్లీ సినిమాలు చేసేందుకు రెడీ అంటుంది. సెకండ్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ ఒక మదర్ గా నా కర్తవ్యాన్ని పూర్తి చేశాను.. ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అంటూ చెప్పింది. పాపని పుట్టగానే నీ కర్తవ్యం పూర్తయిందా అంటూ ప్రణీత మీద నెటిజెన్లు కామెంట్ చేస్తున్నారు. అయితే భర్త ఎంత బిజినెస్ మెన్ అయినా కూడా తనకంటూ ఒక జాబ్ రోల్ ఉండాలని మళ్లీ తనకు ఇంత క్రేజ్ తెచ్చిన సినిమాల పైనే ఫోకస్ చేయాలని చూస్తుంది ప్రణీత. అందుకే తన ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అలరిస్తుంది. ఈమధ్యనే మళ్లీ తన హాట్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎట్రాక్ట్ చేస్తుంది ప్రణీత.

# ఎన్టీఆరా.. మజాకా.. జపాన్ భాషలో రప్ఫాడించాడు..!

మెగా పవర్ స్టార్ రాంచరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో తెరకెక్కిన మూవీ 'ఆర్ఆర్ఆర్ (రౌద్రం రణం రుధిరం). మెగా నందమూరి అభిమానులతోపాటు యావత్ ఇండియన్ ప్రేక్షకులను 'ఆర్ఆర్ఆర్' మూవీ ఓ రేంజులో ఆకట్టుకుంది. విడుదలకు ముందు నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచిన రాజమౌళి అందుకు తగ్గట్టుగానే 'ఆర్ఆర్ఆర్'ను తెరకెక్కింది.'అల్లూరి'గా రాంచరణ్ కొమురంభీంగా రాంచరణ్ సీతగా అలియాభట్ బ్రిటిష్ ప్రిన్సెస్ గా ఓలివియాలు నటించారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ వెటరన్ బ్యూటీ శ్రియ శరణ్ సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను నెలకొల్పి నిర్మాతలకు కాసులవర్షం కురిపించింది. తాజాగా ఈ మూవీని జపాన్ భాషలోనూ విడుదల చేస్తున్నారు. ఈక్రమంలోనే 'ఆర్ఆర్ఆర్' బృందం జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తోంది. ఉదయం నుంచే రాంచరణ్ ఉపాసన ఎన్టీఆర్ ప్రణతి రాజమౌళి రమ తదితరులు 'ఆర్ఆర్ఆర్' ప్రమోషన్స్ ను ఓ రేంజులో చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు నెట్టింట్లో వైరల్ గా మారాయి. కొద్దిసేపటి క్రితమే 'ఆర్ఆర్ఆర్' బృందం టోక్యో వీధుల్లో 'దోస్తీ' పాటకు సందడి చేస్తూ రోడ్డును దాటారు. ఈ వీడియోను ఎన్టీఆర్ రాంచరణ్ పోస్టు చేయగా వైరల్ అయింది. అయితే తాజాగా ఎన్టీఆర్ అభిమానులు మరో వీడియోను నెట్టింట్లో వైరల్ చేస్తున్నారు. ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా టోక్యోలో 'ఆర్ఆర్ఆర్' టీం మీడియా ప్రెస్ మీట్ నిర్వహించింది. అయితే ఎన్టీఆర్ ఎవరూ ఊహించని విధంగా జపాన్ భాషలో మాట్లాడి అక్కడి వారిని ఆకట్టుకున్నాడు. జపాన్ భాషలో అభిమానులను పలుకరించడంతోపాటు వారిని ఉత్తేజపరిచాడు. సుమారు 70 సెకన్ల నిడివితో ఉన్న ఈ వీడియో ఎన్టీఆర్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

నివాస్ న్యూస్



అవనీత్ కౌర్ హాట్ ఇన్ శారీ